# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, నవంబర్ 26, 2023 పేజీలు :




పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్ రావు

## గెలుపునకు మద్దతుగా రోడ్ షో

**-ఆపదలో ఆదుకున్న, తలలో నాలుకలా ఉండే దయాకర్ రావు గెలవాలా?**

**-ఓట్ల ముందట నోట్ల కట్టలు పట్టుకొచ్చిన అమెరికా ఎన్నారైలు గెలవాలా? మంత్రి హరీష్ రావు**



**పాలకుర్తి, నవంబర్ 25, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకు మద్దతుగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శనివారం రోడ్ షో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కరనా సమయంలో దయన్న పోరాడిండు. నాతో కొట్లాడి స్పెషల్ కోటాలో మందులు తెచ్చుకుని ప్రజలను కాపాడుకున్నడు.ప్రతీ గల్లీకి సీసీ రోడ్లు, ఇంటింటికీ మంచి నీళ్లు ఇచ్చిండు దయాకర్ రావు. కాంగ్రెస్ అభ్యర్థి అమెరికాలో విల్లాలు గిఫ్ట్‌గా ఇచ్చి టిక్కెట్లు కొన్నరని కాంగ్రెసోళ్లే అంటున్నరు.దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ స్పూర్తి నిండిన పాలకుర్తి ప్రజల ఆత్మగౌరవాన్ని ఎవరూ కొనలేరు. డబ్బులున్నయని కాంగ్రెసోళ్లకు అహంకారం. దాంతో లీడర్లను కొంటరు కానీ ప్రజలను కొనలేరు. దయన్న గెలుపును నోట్ల కట్టలు అడ్డుకోలేవన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు అని చెప్పి ఉన్నగోసి ఊడపీకిరన్నారు.నమ్మితే మోసపోతం, పాపమంటే గోస పప్పదన్నారు.కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాల్నా? కరెంట్ కావాలంటే దయన్నకు ఓటు గుద్దాలి కాంగ్రెసోళ్లు ప్రతీ రైతుకు 15వేలు అంటున్నరు. కేసీఆర్ మాత్రం ఎకరాకు 16 వేలు ఇస్తమని 12 సార్లు రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ గెలవాల్నా? 12 మంది ముఖ్యమంత్రులు ఉన్న కాంగ్రెస్ గెలవాల్నా? ఓడినోడు నేనే ముఖ్యమంత్రి అంటడు, గెలిచినోడు నేనే ముఖ్యమంత్రి అంటడు. ఇలాంటి కాంగ్రెస్ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి రిస్క్ తీసుకుందామా? గతంలో తండాలకు కరెంటు లేదు, నీళు రావు, రోడ్లు లేకుండే. కానీ దయాకరన్న గెలిచిన తర్వాత డాంబర్ రోడ్లు, ఇంటింటికీ నీళ్లు, 24గంటల కరెంట్ వచ్చింది. ముఖ్యంగా తండాలు గ్రామ పంచాయితీలు అయినయని తండాలు గ్రామపంచాయితీలు చేస్తమని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. ఎల్ హెచ్ పీఎస్ వాళ్లు ఏళ్ల తరబడి కొట్లాడింద్రు. కానీ కేసీఆర్ దాన్ని -మిగతా 2లో

పాలకుర్తి ఎమ్మెల్యేగా

## నన్ను మరోసారి ఆశీర్వదించండి

**-ప్రతి ఇంటిని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్**



**పాలకుర్తి, నవంబరు 25, మనం న్యూస్ :** నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించండి ప్రతి ఇంటిని అభివృద్ధి చేస్తానని శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ రోడ్ షో లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ధయన్న మీ గుండెల్లో ఉన్నాడు, కాంగ్రెస్ పార్టీ వాళ్ళ నమ్మకండి మోసపోకండి ఎమ్మెల్యేగా గెలిచిన గెలవకపోయినా ప్రజాసేవ చేసుకుంటూ ఇక్కడే ఉంటాను బ్రోకర్లను పెట్టుకొని నా గురించి చెప్పించ్చుకోవాల్సిన అవసరం నాకు లేదు నా మంచితనం మీకు తెలుసు కాబట్టే మీరు 15 ఏళ్లుగా నన్ను కాపాడుకుంటున్నారన్నారు అన్ని గ్రామాలను బాగుచేసుకున్నాం, వాడలను బాగు చేసుకున్నాం ప్రతి ఇంటిని అభివృద్ధి చేయాల్సిన సమయం వచ్చింది అందుకు నన్ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి, ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు కట్టించి, చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు ఇప్పిస్తాను.పాలకుర్తిని రెవెన్యూ డివిజన్ చేసి తొర్రూరు లో ఇంజనీరింగ్ కాలేజ్, సబ్ రిజిష్టర్ ఆఫీస్ పెట్టాలని మంత్రి హరీష్ రావును కోరుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఈసారి ఓటు అడగడానికి వస్తె 60 ఎండ్లలో మీరు ఎం చేశారని నిలదీయలని అన్నారు.

మనం సాధించుకున్న తెలంగాణాలో మన అవసరాలు తీరాలంటే

## బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి

**-కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి : నాయిని**



**హనుమకొండ, నవంబర్ 25, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్రలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ హన్మకొండ 10 వ డివిజన్ లో పోస్ట్ ఆఫీస్ (అమృత టాకీస్ పక్కన) నుండి ప్రారంభమై చమన్ మస్జిద్, నుమానియా హాస్పిటల్, యునికాన్ కూలర్స్ పక్క గల్లి, న్యూ రాయపూర, ఉజిలిబేస్, కాపువాడ జెండా, గుండం, మచిలీ బజార్ మీదుగా సాగి హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మార్డుతూ గతంలో కాంగ్రెస్ -మిగతా 2లో



## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

**-ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్**

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**



**జఫర్‌గడ్, నవంబర్ 25, మనం న్యూస్ :** జఫర్‌గడ్ మండల పరిధిలోని కొనాయిచలంలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని తాగునీరు కానీ ఇండ్లు గాని ఇలాంటి లేవు గ్రామపంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని తెలియజేయడం జరిగినది అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కెసిఆర్ కొత్తగా జిల్లాలు కొత్త మండలాలు కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించ -మిగతా 2లో

## ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** ఎర్రగట్టు గుట్ట వెంకన్న స్వామి దర్శనం చేసుకున్న కొండేటి శ్రీధర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హాసన్‌పర్తి 66 వ ఎర్రగట్టు గుట్ట,చింతగట్టు క్యాంప్, రామారం ప్రచారం నిర్వహించబోయే ముందుగా వారికి ఎంతో ఇష్టమైన శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వారితో 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారేపెల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లిమెంట్ కన్వీనర్ తాల్లపెల్లి కుమారస్వామి, హాసన్‌పర్తి మండల అధ్యక్షులు కదిపికొండ సంతోష్ రెడ్డి, సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-తిమ్మరాయిని పహాడ్ రైతుబంధు గ్రామ కన్వీనర్ కొండవీటి ప్రదీప్‌కుమార్**



**చెన్నారావుపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** బిఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల నాయకులు, తిమ్మరాయిని పహాడ్ రైతుబంధు గ్రామ కన్వీనర్ కొండవీటి ప్రదీప్ కుమార్ అన్నారు. శనివారం తిమ్మరాయిని పహాడ్ గ్రామంలోని చంద్రు తండాలో నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు, తండావాసులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి పెద్ది సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రెడ్డిమాసి కిషోర్, ఉప సర్పంచ్ పుదోట శౌరిరాజు, పూదోట అర్లయ్య, పుట్టి భాస్కర్, నాగోతు కిరణ్, ఇలసరపు సతీష్, సట్టు గిరిబాబు, మంద చిన్ను, ఇలసరపు నరేష్, మహమ్మద్ చిన్ను పాష, కట్టయ్య, చింతల రాములు, ధారావతు రమేష్, కిరణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో విద్యార్థినిలకు పరిశుభ్రత పై అవగాహన సదస్సు

**చెన్నారావుపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రుతుస్రావం పరిశుభ్రత అనే అంశం పై విద్యార్థినిలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ఫార్మాడి విద్యార్థినులు మాట్లాడారు. రుతుస్రావం అనేది ఒక సహజ సిద్ధమైన శరీర లక్షణం అని ఈ విషయం లో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎలాంటి ఆహార నియమాలు పాటించాలో అవగాహన కల్పించారు. అలాగే శానిటరీ ప్యాడ్స్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాషింగ్ యొక్క ప్రాముఖ్యత, ఆ సమయం లో పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ విషయంలో ఆడపిల్లలు వారి తల్లి తండ్రులతో గాని ఉపాధ్యాయులతో గాని భయ పడకుండా సిగ్గు పడకుండా భావ వ్యక్తీకరణ చేయాలని తెలిపారు.జంకు పదార్థాలను తినడం వలన హార్మోనుల అసమతుల్యత జరిగి సమస్య తీవ్రం అయ్యే అవకాశం ఉందని సూచించారు.ఈ కార్యాక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్ కుమార్,కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయునీలు రాజ్యలక్ష్మి, సుజాత,కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గా విజయం సాధించాలని ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**కరుణాపురం, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద పెండ్యాలలో గల ఆసియా ఖండం లోనే అతిపెద్ద చర్చి అయిన క్రీస్తు జ్యోతి ప్రార్ధన మందిరం లో 3 వ సారి ఆ క్రీస్తు ఆశీస్సులతో ఎమ్మెల్యే గా విజయం సాధించాలని డా..బ్రదర్ సంఘాల పాల్సన్ రాజ్ గారి ఆశీస్సులు తిస్కున్న బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్



## తెలంగాణ ప్రజలారా సోనియాగాంధీ ఋణాన్ని తీర్చుకుందాం



**హనుమకొండ, నవంబర్ 25, మనం న్యూస్ :** తెలంగాణ మూడున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ దశాబ్దాల ఆకాంక్ష అయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాన్ని గొప్ప మనస్సుతో అవగాహన చేసుకొని ఎన్ని ఒడిదొడుకులు, అడ్డంకులు, అవాంతరాలు, కష్టనష్టాలు ఎదురైనప్పటికీ సాహసోపేత నిర్ణయం తీసుకొని సోనియాగాంధి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది. దశాబ్దకాలమైనప్పటికి తెలంగాణ ప్రజలమైన మనం ఆమె ఋణాన్ని తీర్చుకోలేకపోయాము, అట్టి గొప్ప అవకాశం ఇప్పుడు ఈ ఎన్నికల రూపంలో వచ్చినందున ప్రస్తుత ప్రభుత్వము తెలంగాణ ప్రజలను వంచించి మోసం చేసి స్వలాభం కోసం తెలంగాణను నిండా ముంచినందున తిరిగి ఇంటికి పంపే అవకాశం మనకు వచ్చింది కాబట్టి అన్ని సబ్బండ వర్గాలకు సమన్యాయం చేసే ప్రజాస్వామ్య యుతం గా పాలనను అందించే పార్టీ కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టియేనన్నది అక్షర సత్యం. కావున బిసి అన్ని వర్గాల ప్రజలకు ముకుళిత హస్తాలతో వినమ్రంగా విజ్ఞప్తి చేస్తూ మన అమూల్యమైన ఓటును ప్రలోభాలకు, మోసాలకు గురికాకుండా కాంగ్రెస్ పార్టి యొక్క చేతి గుర్తుపై వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలుపించుకొనడం ద్వారా దశాబ్దకాలంగా దగా పడిన తెలంగాణను తిరిగి వజ్రపు తెలంగాణ గా మార్చుకొని అన్ని వర్గాల అభ్యున్నతికి తద్వారా తెలంగాణ సమగ్ర అభివృద్ధికి మనవంతుగా సహకరిద్దామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంక సంపత్ యాదవ్, బంక సరళ సంపత్ యాదవ్, బంగి సతీష్, నల్ల సత్యనారాయణ, చిన్నాల మొగిళి, ముస్కె కుమార్, కన్నబోయిన సాగర్, పల్లెబోయిన సతీష్, కే సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మనం సాధించుకున్న తెలంగాణాలో...

**మొదటి పేజీ తరువాయి...** పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలు, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పతకాలు బేరీజు వేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీమ్ లను అమలు చేసి చేస్తాం, ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కింది, ఏ ఆకాంక్షల కోసం అయితే మనం తెలంగాణా రాష్ట్రము కోసం కొట్లాడినమో తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక అవి నెరవేర లేదు తెలంగాణా దేనికి సాధించుకున్నాం ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వయం పాలన, కొరకు కాని సాధించున్న తెలంగాణాలో రాచరికం, నియంత పాలనా సాగుతుంది.తెలంగాణా రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఈ సారి అవకాశం ఇస్తే నెల రోజుల్లోపే ఆర్ గ్యారంటి స్కీమ్ లను ప్రజలకు అందచేస్తాం, తొమ్మిదేంట్ల పాలనలో ముఖ్యమంత్రి హెూదాలో కేసిఆర్ వరంగల్ కు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదు వరంగల్ నగరాన్ని వాషింగ్టన్ చేస్తామంటూ కేసిఆర్ ఇచ్చిన హామీ ఏమయిది ? నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ.. ఎన్నికలు సమిపిస్తున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలి.తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతూ ఉద్యమాలు చేస్తున్నట్టు నటిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు, బెజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు మేము కొట్టినట్టు చేస్తాం నువ్వు ఏడ్చినట్టు చేయి అని బెజెపి బిఆర్ఎస్ కలిసి కట్టుగా ఈ దుర్మార్గానికి ఎండగట్టినాయి.మేధావులు విద్యార్థులు ప్రజలు ఆలోచించాలి రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆహికారంలో ఉండి ఏం సాధించిందో వరంగల్ నగరం ఏం అభివృద్ధి చెందిందో, మనం సాధించుకున్న తెలంగాణాలో మన అవసరాలు తీరాలంటే బిఆర్ఎస్ పార్టీని బొంద పట్టాలంటే కాంగ్రెస్ పార్టీ వెంట తెలంగాణా వాదులందరూ కలిసి పోరాడాలి, ఈసారి జరిగే ఎన్నికలు ప్రజలకు కేసిఆర్ నియంత్రుత్వానికి మధ్య జర్గుతున్న ఎన్నికలు. కాబట్టి ప్రజలందరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, గొట్టిముక్కుల రమణ రెడ్డి పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

**మొదటి పేజ తరువాయి....** లేనటు వంటి దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3లక్షల ఇస్తానని మాయమాటలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ సంవత్సరాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలైనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది కావున డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్ రావు...

**మొదటి పేజ తరువాయి....** నిజం చేసిండు. లంబాడీల కలను నెరవేర్చిమన్నారు. గిరిజనులకు ఈ సారి దయాకర్ అన్నను గెలిపిస్తే అందరికీ గిరిజన బంధు అమలు చేస్తామన్నారు. దయాకర్ అన్న మంచి మనిషి. గుణమున్న వ్యక్తి. ఆపద వచ్చినప్పుడు సాయం చేసే మనిషి. కాంగ్రెసోళ్లు నోట్ల కట్టలతో విమానం దిగంగనే చూసి ఆగమవుతామా?దయన్నను గెలిపించి ఆత్మగౌరవాన్నికాపాడుకుందాం. పాలకుర్తి పవర్ ఫుల్ గా ఉండాలంటే దయన్నని గెలిపించాలి. నిన్న ప్రియాంకా గాంధీ వచ్చింది. ఆమె సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్ లో 403 నియోజకవర్గాలు ఉంటే కేవలం 2 మాత్రమే గెలిచింది కాంగ్రెస్. అక్కడ ఎన్నికల ఇంఛార్జ్ ప్రియాంక గాంధీనే. ఈమెను సొంత ప్రజలే ఓడించింద్రు. అలాంటి మనిషి ఇక్కడికొచ్చి చెప్తే ఓటేస్తామా? కాంగ్రెస్ వస్తే కరువు వస్తది. కాంగ్రెస్ వస్తే రైతుబంధు పోతది. కాంగ్రెస్ వస్తే కరెంట్ కట్ అయితది. కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలో ఉంటే కేసీఆర్ కి హైకమాండ్ ప్రజలే. మన ఇంటి పార్టీ, మన కేసీఆర్ ని మూడోసారి గెలిపించుకుందాము.

## పదిమందిని సంతోష పెట్టగలిగినప్పుడే నిజమైన సంతృప్తి

### సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి



**కాజీపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** కాజీపేట లోని సహృదయ వృద్ధ ఆశ్రమాన్ని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్, అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి సందర్శించి వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకుని వారికి అవసరమై చలిని నివారించే చలిక్యాప్స్, డైపర్స్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్నదానిలో పదిమందిని సంతోష పెట్టగలిగితే ఎంతో సంతృప్తి చెందగలం అని అన్నారు, వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదు, బాధ్యత లను కూడా భారంగా భావించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. వృద్ధులకు ప్రేమ, ఆప్యాయతలు పంచాలని వారి వయస్సుకు గౌరవం ఇవ్వడం మన సంస్కారానికి నిదర్శనం అని అన్నారు. రోజు రోజుకు వృద్ధ ఆశ్రమాలు పెరిగే సంస్కృతి మంచిది కాదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ఏ అవసరం ఉన్నా తనకు తెలియ చేయవచ్చని చేయగలిగిన సాయం తప్పక చేస్తానని తెలిపారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### - చిట్యాల సీఐ దాసారపు వేణుచందర్



**మొగుళ్లపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ :** ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చిట్యాల సీఐ దాసారపు వేణుచందర్ ప్రజలకు సూచించారు. శనివారం ఎస్ఐ జాడీ శ్రీధర్ నేతృత్వంలో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్పీఎఫ్, కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులతో కలిసి ఆయన ఇస్సిపేట, పాత ఇస్సిపేట గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దాసారపు వేణుచందర్ ఆయా గ్రామాలలోని ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజకీయ నాయకులు, యువకులు, ప్రజలు, మేధావులు, రైతులు వివిధ వర్గాల వారితో మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఏలాంటి ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు డబ్బును ఎరచూపి మద్యానికి బానిసలను చేస్తూ ఓటును కొనుక్కోని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్లు ఓట్లను సద్వినియోగం చేసుకునేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

## భీమదేవరపల్లి మండలంలో బిఎస్ఎఫ్ జవాన్ల ఫ్లాగ్ మార్చ్

**భీమదేవరపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండ లంలోని కొత్తపల్లి, కొప్పూరు, భీమదే వరపల్లి, గట్ల నర్సింగాపూర్, ముస్తఫా పూర్, మల్లారం, ధర్మారం వివిధ గ్రా మాలలో ఎన్నికల నేపథ్యంలో భాగంగా 40 మంది బిఎస్ఎఫ్ జవాన్లు ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.సాయిబాబు సిబ్బంది అందరు ఫ్లాగ్ మార్చ్, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరిగింది.



# తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ సంగెం, నవంబర్ 25, వరంగల్ :** కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో స్థానం లేకుండా చేయాలని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు. శనివారం నియోజకవర్గంలోని సంగెం మండలం రామచంద్రపురం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణను అన్ని రంగాల్లో కేసీఆర్ అభివృద్ధి చేశారని, వారి పాలనలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉన్నారని అన్నారు. అలాంటి సమయంలో అరవై ఎండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఛాన్స్ అంటూ బోగస్ మాటలు చెప్పుకుంటూ ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పార్టీల నాయకులు గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని అన్నారు. ఒక్క రామచంద్రపురం గ్రామంలోనే దాదాపు 53 కోట్లతో అభివృద్ధి చేసామని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల అనంతరం ఆసరా పెన్షన్ ద్వారా అత్తకు రూ.5000, కోడలకి సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 ఇస్తామని మళ్ళీ ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఇంటి లో మొత్తం అత్త కోడలకు కలిపి రూ.8000 వస్తాయని అన్నారు. పట్టణాల కంటే పల్లెలు అభివృద్ధి చెందాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంలో పల్లెల్లో పల్లె ప్రగతి, హరిత హారం, వైకుంఠ ధామం, క్రీడా ప్రాంగణం ఇలా ప్రతి ఒక్కటి చేసామని అన్నారు. నియోజకవర్గంలోని మన సంగెం మండలానికి టెక్స్టైల్ పార్క్ తీసుకువచ్చామని దానిలో మన గ్రామ యువత కు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యక ర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లకు ముందు వర్ధన్నపేట ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది

### -మున్సిపాలిటీతో మారిన వర్ధన్నపేట రూపురేఖలు



**వర్ధన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** కాంగ్రెస్, బీజేపీ నాయకుల కుటిల రాజకీయాలు ప్రజలకు తెలుసు. చుట్టపుచూపుగా వచ్చిన నాయకులు ఎదో చేస్తాం అంటే ఎవరు నమ్మే స్థితిలో లేరు.వర్ధన్నపేట ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి చేసుకుందాం. ఎన్ని కల ప్రచారంలో భాగంగా వర్ధన్న పేట మున్సిపాలిటీ పరిధిలోని నిలగిరి స్వామి తండా, డీసి తండా, గుబ్బేటి తండా, కోనాపురం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్య క్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ గారు రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన బిఆర్ఎస్ అధికారం లోకి రావడన్ని అడ్డుకోలేరని వెల్లడించా రు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గార్ల ఆశీస్సులతోవర్ధన్నపేట మున్సిపాలిటీని 239 కోట్ల 81 లక్షల 79 వెల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభా గాన నిలపడమే కాకుండా ప్రతీ గడకు సంక్షేమ ఫలాలు ఆందించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,జిల్లా రైతు బందు కో ఆర్డినేటర్ లలితా యాదవ్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిస్కు వద్దు కారుకు ఓటు గుద్దు హరీష్ రావు





**బచ్చన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** కమలం, చేతి గుర్తులకు ఓటేసి రిస్కు పడొద్దు కారు గుర్తుకు వోటేసి సురక్షంగా వుండు అని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధిక మెజారిటీతో గెలిపించాలని రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గత 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారని గమనించిన కేసీఆర్ పట్టుదలతో తెలంగాణ ప్రజలను ఏకంచేసి ఢిల్లీ కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా అవతారంపజేశాడన్నారు. తెలంగాణ ఏర్పడ్డంక ప్రతి కుటుంబానికి ఏదోవోక సంక్షేమ ఫలం అందించాడన్నారు. రాష్ట్రాన్ని అనతి కాలంలోనే దేశంలోనే నంబర్ వన్ గా నిలిచి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపాడన్నారు. ముచ్చడగా మూడోసారి కేసీఆర్ ను సిఎం గా చేసి హాట్రిక్ సాధించాలన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడని పల్లాను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి అంటే ఏంటో పల్లా గెలిచినంక మీరే చూస్తారన్నారు. రోడ్ షోలో పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదిరెడ్డి, తాటికొండ రాజయ్య, బోడకుంటి వెంకటేశ్వర్లు. జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టి అధ్యక్షులు చెంద్రారెడ్డి, మండల రైతు బందు అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి అనిల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణ చందర్, ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనకయ్య, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు షబ్బీర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజీమ్, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గండమల్ల నరేందర్, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముషిని రాజు, కోనేటి స్వామి, కృష్ణంరాజు, ఈదులకంటి ప్రతాప రెడ్డి, సిద్ధిరామిరెడ్డి, జిల్లా సందీప్, సందీప్, కర్ణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## చిల్పూర్ మండలంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**చిల్పూర్, నవంబర్ 25, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల ఆధ్వర్యంలో చిల్పూర్ మండలంలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని లింగంపల్లి, కొండాపూర్, కృష్ణాజి గూడెం గ్రామాల తోపాటు చిన్న పెండ్యాల గ్రామంలో గడపగడపకు తిరిగి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకం మేనిఫెస్టోను ఆయా గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గము ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం దాదాపు ఖరారు అయినట్లు ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో అధికార పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయని, తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మామిడాల యాదిరెడ్డి, ఇల్లందుల యాదగిరి, గడ్డమీద రాజయ్య, మాచర్ల రాజు, రామడుగు బుచ్చి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న కారు పార్టీ



**వాజేడు, నవంబర్ 25, మనం న్యూస్ :** వాజేడు మండల పరిధిలో గల మొరుమూరు గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తెల్ల వెంకటరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతిరోజు గ్రామ గ్రామాన గడపగడపకు కారు గుర్తును పరిచయం చేస్తున్నారు. కాగా శనివారం జిపి పరిధిలో గల బొల్లారం గ్రామంలో అక్కడ నివసిస్తున్న గిరిజనులతో మమేకమై ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ఇస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కారు గుర్తుపై ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శారద, స్థానిక సర్పంచ్ పూసం నరేష్ కుమార్, కురుసం రాంబాబు, గౌరారపు కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నాయిని రాజేందర్ రెడ్డిని గెలిపిస్తే జిల్లాను అభివృద్ధి చెస్తారు

### -డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల

**హనుమకొండ, నవంబర్ 25, మనం న్యూస్ :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున ప్రచారం అనంతరం జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మాట్లాడుతూ నాయిని ని భారీ మెజారిటీ తో గెలిపిస్తే జిల్లా ని అభివృద్ధి చేస్తారన్నారు. జిల్లాను అన్ని రకాలుగా కెసిఆర్, నియోజకవర్గం ఎమ్మెల్యే జిల్లాను అభివృద్ధి చేయకపోగా ఒక్క వర్షం కూడా జిల్లా మొత్తం మునిగి పోతింది అన్నారు. జిల్లా లో ఎవరికి కష్టం వచ్చిన కూడా నేనున్నా అంటూ నిత్యం తోడు వుండే నాయకుడు అన్నారు. నియోజకవర్గంలో అన్ని కులాలు మతాలు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు మేధావులు ఉద్యమకారులు అందరు మద్దతుగా నిలుస్తురన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలు ఆశీర్వాదించి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.

# కాంగ్రెస్ స్కామర్లు తెలంగాణ సంపదను దోచుకునేందుకు ప్రయత్నం

**- సమైక్య వాదుల కుట్రలు జరుగుతున్నాయి జాగ్రత్తగా ఉండాలి**

**- సమైక్యవాదుల కుట్రలు ఛేదించేందుకు అందరు ఏకంకావాలి**

**- పల్లా రాజేశ్వర్ రెడ్డికి మద్దతుగా కాకతీయ యునివర్సిటీ జేపీసీ సంఘాలు**



**జనగామ, నవంబర్ 25, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో గత నెల రోజులుగా సమైఖ్యవాదుల ఆలోచన మేరకు కాంగ్రెస్ స్కామర్లు తెలంగాణ సంపదను దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిద్ధం కావాలని కాకతీయ యునివర్సిటీ జేపీసీ సంఘాల నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రథసారది కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మూడవ సారి ముఖ్యమంత్రిగా చేసేం దుకు కేసీఆర్ బలపరిచిన జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు.

**పల్లా జనగామకు రావడం అదృష్టంగా భావించాలి**

**పాలమాకుల కొమురయ్య, బీఆర్ఎస్వీయూ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్**

కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడైన పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ బీఆర్ఎస్ అభ్యర్తిగా రావడం జనగామ ప్రజలు అదృష్టంగా భావించాలని రాజేశ్ అన్నారు. సమైఖ్యపాలకుల ఆలోచనల మేరకు కర్ణాటక రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ స్కామర్లు కలిసి తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇందుకుగా తెలంగాణ ప్రజలు మేల్గొని వారి కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. కేసీఆర్ మూడవ సారి ఏర్పాటు చేయబోతున్న ప్రభుత్వంలో నిరోద్యోగులకు పెద్దపీట వేయనున్నారని అన్నారు.

**విద్య, వైద్యం, నిరుద్యోగుల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వనున్న కేసీఆర్ ....**

**ఇట్టబోయిన తిరుపతి యాదవ్. కాకతీయ యునివర్సిటీ విద్యార్థి చైర్మెన్**

గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం నీళ్లు సంక్షేమ పథకాలైన ప్రాదన్యత రంగాలను పతాక స్థాయి తీసుకెళ్లి దేశంలోనే నెంబర్వన్ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నాడని. మూడవ ముఖ్యమంత్రి అయిన తర్వాత వైద్యం విద్య రంగాలపై దృష్టి సారించి మరింత ముందుకు తీసుకెలతానని ఎప్పటికప్పుడి చెపు తున్న నగ్న సత్యమని. అలాగే ఈ ఐదు సంవత్సరాలలో 'నిరుద్యోగుల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికను ప్రకటించడం జరిగిందని అన్నారు. పది సంవత్సరాలలో కరువు ప్రాంతంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని పచ్చని పైరుగా మార్చిన ఘనత కేసీఆర్కి దక్కుతుందని అన్నారు. ఉద్యమ పార్టీనుండి ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్న పార్టీగా బీఆర్ఎస్ పార్టీని సమర్థించడంలో ముందు వరుసలో ఉండి పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునేంద కు కాంగ్రెస్ టీడీపీ పొత్తుతో వస్తున్న కుట్రదారులను తిప్పికొట్టాలని డిమాండ్ చేస్నున్నామని అన్నారు. -

**విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ : గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ (గుగులోతు రాజు నాయక్) ...**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకునేందుకు విజన్ ఉన్న నాయకుడైన కేసీఆర్ జనగామను అభివృద్ధి పథంలో నడిపించేందుకు మరో విజన్ ఉన్న నాయక డిని పంపించాడని ఇందుకు ప్రతి వారు పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించుకునేందుకు ముందుకు నడవాలి. జనగామ ప్రాంతంలో 40 శాతం మంది గిరిజన ప్రజలు ఉన్నారని తెలంగాణ ప్రాంతం ఏర్పడ్డాకు తండాలను గ్రామ పంచాయితీలుగా చేసిన ఘనత ఆ మహానుభావుడికే దక్కుతుంది. గత పాలకులకంటే బిన్నగా అలోచన పరమైనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచాడు.

**దళితుల ఆత్మీయ బందువు కేసీఆర్ : మేడ రంజిత్ కుమార్**

**తెలంగణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

తెలంగాణ రాష్ట్రంలో అనగారిన వర్గాలుగా జీవనం సాగిస్తున్న దళితులకు దళిత బందు. దళిత విద్యార్తులకు విదేశీ విద్యను అందించడంలో కేసీఆర్ ఆత్మీయ బందువుగా నిలిచాడని, దేశంలో ఎక్కడ లేనవంటి 125 అడుగుల బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించాడని, నిరుద్యోగ దళిత యువకులకు దళిత బందు అందించి ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న నాయకుడు కేసీఆర్ అని, ఇందుకుగా జనగామను అభివృద్ధి చేసుకునేందుకు స్వచ్ఛమైన నాయకుడైన పల్లాను పంపించారని. పల్లాకు బేషరతుగా మద్దు ప్రకటించి అత్యదిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

# వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకే పూర్తి మద్దతు



**కాజీపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా కాజీపేట మీడియా పాయింట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే వడ్డెర బ్రతుకులు బాగుపడతాయని తెలంగాణ ఉద్యమంలో వడ్డెర్లు కూడా పాల్గొని సాధించిన తెలంగాణలో ఈ యొక్క ముఖ్యమంత్రి వడ్డెర్ల సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు. మా యొక్క సమస్యలను చెప్పుకుందామంటే ఏనాడు ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వలేదని తెలిపారు. వృత్తి సమస్యలలో ఇబ్బంది పడుతున్నప్పటికీ గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి అసమర్థత పాలన కొనసాగించడం జరిగిందని తెలిపారు. వడ్డెర సమస్యలను కాంగ్రెస్ పార్టీ మాత్రమే వారి యొక్క మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెర్ల సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రకటించినందున తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ అన్ని నియోజక వర్గాలలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి మా వడ్డెర సంఘం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిలయ్య,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి ప్రదీప్,మండల ప్రెసిడెంట్ పల్లపు నవీన్, వెంకన్న, రాజు, రాకేష్, శేఖర్, ఈశ్వర్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం

**చిల్పూర్, నవంబర్ 25, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్ర రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేద మంత్రోచ్చారణలతో కన్నుల పండుగ కొనసాగింది. చిల్పూర్ మండలంలోని వివిధ



గ్రామాలతో పాటు పరిసరాల మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులకు వరంగల్ కు చెందిన మోకాళ్ళ సుధాకర్ రెడ్డి, రజని, వైట్ల వెంకటేశ్వర్లు, నిర్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిని లక్ష్మీ ప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**రఘునాథపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ :** మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కౌడగాని మాధవ రావు (35)కు గత 15 సంవత్సరాల క్రితం దేవరుప్పల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనిత తో వివాహం జరిగింది. కొంతకాలం అన్యోన్యంగా కొనసాగిన వారి కాపురంలో తాగుడు కారణంగా గొడవలు జరుగుతుండేవని తెలిపారు. అతని తీరులో మార్పు రాకపోవడంతో విసుగు చెందిన భార్య హనుమకొండలోని తన పుట్టింటికి ఇద్దరు పిల్లలను తీసుకొని కొద్ది రోజుల క్రితం వెళ్లిపోయింది. భార్య పుట్టింటికి



వెళ్లిపోవడంతో మనస్థాపానికి గురైన మాధవరావు మద్యానికి మరింత బానిసైనట్టు తెలిపారు. దింతో అతని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో కొంతకాలం ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకుని ఈమధ్యనే అతను డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చినట్టు తెలిపారు. అయినా కూడా అతని తీరు మారకపోగా మరింత మద్యానికి బానిస కాగా ఆరోగ్యం పూర్తిగా విషమించి మృతి చెందాడు. అతను ఇంట్లో ఒంటరిగా ఉండటంతో ఎవరు అంతగా గమనించలేదు. కానీ శనివారం చుట్టుపక్కల ఉన్న వారికి మాధవరావు ఇంటి నుండి కుళ్ళిపోయిన వస్తుండడంతో అనుమానం వచ్చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం భార్య హన్మకొండ లో ఉంటున్నట్టు తెలుస్తుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చాగర్ల రఘుపతి తెలిపారు.

# పెద్ద సార్ దగ్గరికి పోతా .. పైసలు తెచ్చి పనులు చేస్తా

**-ఊసరేల్లిలా రంగులు మార్చుతున్న కొమ్మూరి**

**-కాంగ్రెస్ జెండాకు ఎజెండాలు లేవు**

**-బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ, నవంబర్ 25, మనం ప్రతినిధి :** జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పెద్ద సార్ కేసీఆర్ వద్దకు పోతా పైసలు తెచ్చి అభివృద్ధి చేస్తా రంగులు మార్చే ఊసరేల్లిలా కోమ్మరి ప్రతాపరెడ్డి ప్రజల వద్దకు వస్తున్నాడు జాగ్రత్తగా ఉండాలని జనగామ టిఆర్ఎస్ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని జనగామ టౌన్ లోని 11, 12 వార్డ్ ల్లో శనివారం బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పల్లాకు కాలనీ వాసుల నుంచి అపూర్వ స్పందన స్థానికులు ఎదురేగి స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, పూలు చల్లుతూ ఆయనకు బ్రహ్మరథం పట్టారు..వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రత్యేక ప్రణాళిక ద్వారా వాటికి పరిష్కారం చూపు తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. రాష్టంలో 46 లక్షల పింఛన్లు ఇస్తున్నాం. గెలిచిన నెల రోజుల్లోనే పెండింగ్ లో ఉన్న పింఛన్లను ఇప్పిస్తా, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారికి ప్రభుత్వ పథకాలను కేసీఆర్ ఇచ్చారని అన్నారు. నియోజకవర్గానికి గృహలక్ష్మీ కింద 13 వేల ఇళ్లను కేసీఅర్ మంజూరు చేశారని, ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు వచ్చేలా చూస్తానని, దేశంలో చేనేతలను ఆదుకున్నది కేసీఆర్, కేటీఆర్ మాత్రమేనని, చేనేతకు చేయూత, చేనేత భీమా ద్వారా ఆర్థిక భరోసా ఇస్తున్నాడని అన్నారు. బతుకమ్మ చీరల ద్వారా చేనేతలకు ఉపాధిని కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. జనగామలో టెక్స్టైల్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి, వచ్చే ప్రభుత్వంలో వృద్దుల పింఛన్లను రూ.4 వేల చొప్పున అందిస్తామని, ఆడబిడ్డలకు సౌభాగ్యలక్ష్మీ కింద నెలకు రూ. 3 వేల అందించనున్నామని, రూ. 400 కే గ్యాస్ సిలిండర్, ప్రతి వార్డుకు మహిళా భవన్ నిర్మాణానికి కృషి నేను ఇక్కడి వాడినే ఇక్కడే ఉంటా, ఇక్కడి ప్రజల సమస్యలు వింటానని అన్నారు. 2004 లో గెలిపిస్తే ఆదివారం ఎమ్మెల్యేగా కొమ్మూరి పేరు తెచ్చుకున్నారని పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుగా తనలాగే నేను కూడా అందుబాటులో ఉండనని ప్రతాప్ రెడ్డి అంటున్నారని అన్నారు. అభివృద్ధి అంటే ఏంటో నాకు తెలుసు..పెద్ద సారు దగ్గరకు పోతా.. పైసలు తెచ్చి పనులు చేస్తా, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ కాదని ఊసరవెల్లి సిగ్గుపడేటట్లు కొమ్మూరి పార్టీలు మార్చాడని, ఊసరవెల్లితో పోటీ పడుతున్నాడని, ఇన్ని జెండాలు, పార్టీలు మార్చిన వ్యక్తి ఓటేస్తే అభివృద్ధి జరగదని అన్నారు. కేసీఅర్ మూడోసారి సీఎం కావడం కోసం బీఆర్ఎస్ కు ఓటేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు భూలక్ష్మి నాయకులు నీలా యాదగిరి పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ప్రభుత్వం, రైతు బంధు ప్రభుత్వం

**వరంగల్ సంగెం, నవంబర్ 25, మనం న్యూస్ :** పరకాల నియోజక వర్గంలోని సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగం గా పరకాల బీఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాట్రపల్లి గ్రామంలో 40 మంది పెన్షన్ ఇస్తే, నేడు కేసీఆర్ నాయత్వంలో 400 మంది పెన్షన్ లు ఇస్తున్నామని అన్నారు. పేద వాడి



సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆలోచిస్తుందని, బీఆర్ఎస్ పార్టీ రైతు బంధు పార్టీని, కాంగ్రెస్ పార్టీ పెండింగ్ ప్రాజెక్టులని, బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిర్మాణం చేసి పూర్తి చేసిన ఘనత కేసీఆర్ అని, రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసామని అన్నారు. గృహలక్ష్మీ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి పేద వాడికి రూ.3 లక్షల రూపాయలు అందజేస్తామని అన్నారు. ఆనాడు గ్రామంలో రోడ్డు లేదని కానీ నేడు ప్రతి గ్రామంలో రోడ్డు వేసుకొని, రైతుల వ్యవసాయ భూముల దగ్గరకు రోడ్డు వేసుకుంటున్నామని, దాని ద్వారా భూముల రేట్లు అధికంగా పెరిగి రైతుల మొఖంలో సంతోషం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ శివలింగయ్య



**పాలకుర్తి, నవంబర్ 25, మనం న్యూస్ :** నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను (ఈవీఎం) ల పంపిణీ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య, మాట్లాడుతూ జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ 98, స్టేషన్ ఘన్పూర్ 99, పాలకుర్తి 100, లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాల మేరకు దరఖాస్తు చేసుకున్న, పోస్టల్ బ్యాలెట్లు, హోమ్ ఓటింగ్, పిడబ్ల్యూఓ, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధుల హోమ్ ఓటింగ్, జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు అప్రమత్తత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని వారికి ఆదేశించారు. కలెక్టర్ తో (అదనపు కలెక్టర్) పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్, స్టేషన్గన్పూర్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు కొండల్ రెడ్డి, మొగులప్ప, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన యువకులు



**లింగాల ఘనపురం, నవంబర్ 25, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చేందిన యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఎంతో బాగున్నాయాని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, రాష్ట్ర నాయకుడు దిలీప్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్ విజయ మనోహర్, భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజ రవీందర్ రెడ్డి, యూత్ నియోజకవర్గం అధ్యక్షులు అనిల్, మండల అధ్యక్షులు సంపత్, ప్రచారకార్యదర్శి నీలం మోహన్, బెజ్జం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**పాలకుర్తి/తొర్రూరు, నవంబర్ 25, మనం న్యూస్ :** తొర్రూర్ పట్టణానికి చెందిన రిక్షా అమాలి సంఘం (రామ కృష్ణ అడ్డ) కార్మికులు



సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఝూన్సీ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారికి మూడు రంగుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి అధిక మెజార్టీతో గెలుస్తుందని, మాయం మాటలు చెప్పి మభ్య పెట్టే వారిని తరిమి కొట్టాలని,అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని కోరినారు.

# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి





**-జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి**

**నర్మెట్ట, నవంబర్ 25, మనం న్యూస్ :** అభివృద్ధి అన్నాడు కావాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోళ్లను తినేవాడు పోయి గొర్లను తినేవారు వస్తున్నారని వారిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జనగామ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డి అన్నాడు. మండలంలో పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు కన్నాయిగూడెం, వెల్దండ, అమ్మాపురం, రత్న తండా, ఇసుక బాయి తండా, ఇప్పలగడ్డ, గుంటూరుపల్లి, మల్కపేట, హనుమంతపూర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన కెసిఆర్ పాలన పై ధ్వజమెత్తారు. జనగామఅభివృద్ధిని తుంగలో తొక్కిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అవినీతికి పాల్పడడంతోపాటు జనగామ లో 10 ఏళ్లపాటు వెనకబాటు తనానికి గురి చేశాడని తెలిపారు. పల్ల రాజేశ్వర్ రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వద్దంటూ జనగామ చౌరస్తాలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించిన సంగతిని ప్రజలు గుర్తు చేసుకోవాలని తెలిపారు. 8 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏ ఒక్కనాడు అయినా జనగామ నియోజకవర్గంలో పర్యటించాడా అభివృద్ధి చేశాడా మళ్లీ ఏమని ఎమ్మెల్యేగా తనకు ఓటు వేయమని అడుగుతున్నాడని ఆయన యద్దేవా చేశారు 6 గ్యారంటీలతో పలు అభివృద్ధి పథకాలను ముందుకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనని గెలిపించాలని ప్రజలను కోరారు మూడు ఎకరాల భూమి లేదు దళిత బంధులేదు రుణమాఫీ కాలేదు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవు పంట నష్ట పరిహారం అందలేదు ఇంటికో ఉద్యోగం సంగతి దేవుడెరుగు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని గద్దెనెక్కి మాట తప్పిన కేసీఆర్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని తెలిపారు. విద్యావంతులైన యువత నిరుద్యోగంతో చెడు వ్యసనాలకు బానిసలైతూ ప్రాణాలు కోల్పోతూ నిరాశ చెందుతూ రోడ్లపై తిరుగుతున్నారని వారి ఉసురు టిఆర్ఎస్ నాయకులకు తగలకుండా పోదని అన్నారు. ఉద్యమంలో అసువులు బాసిన యువకుల తల్లిదండ్రుల కోసం కేసీఆర్ కుటుంబాన్ని వెన్నాడుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి ప్రజలు తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో రోడ్లు గెలవనరులు తాగునీటి సౌకర్యం ఉద్యోగ ఉపాధి కల్పన దిశగా కంపెనీలను ఏర్పాటు చేయిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులు గంగంనర్సింహారెడ్డి జయరాం నాయక్ సీనియర్ నాయకులు చెక్కిల నరసింహ బైరగోని సురేందర్ బైరగోనికరుణాకర్ బుర్ర రాజు గౌడ్ కళ్ళే రామకృష్ణ రాజకుమార్ బాల్ సింగ్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పాతూరు సుగుణమ్మ మాజీ ఎంపీటీసీ చెక్కిళ్ల నర్సమ్మ సర్పంచి కుంటి జగన్ బైరగోని అంజయ్య బాబురావు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా పలు గ్రామాలను బి ఆర్ ఎస్ బిజెపి కార్యకర్తలు నాయకులు పలువురు కొమ్మూరి సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

# ఇందిరపై కేసు పెట్టావు కదా రాజయ్య





**-విజయ రామారావు అంటే భయమా**
**-అవును మేము మాదిగ బిడ్డలమే**
**-నీ కులం పేరు ఎందుకు చెప్పుకోవడం లేదు**
**-కడియం శ్రీహరి పై జడ్పిటిసి మారపాక రవి తీవ్ర విమర్శ**

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 25, మనం న్యూస్ :** కడియం శ్రీహరిని ఎన్కౌంటర్లు చేశావని మాదిగలను చంపావని నీవు దళిత ద్రోహిని దళితులను ఓట్లు అడిగే హక్కు నీకు లేదని స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిర అంటేనే కడియం శ్రీహరికి కోపం వచ్చింది కదా మరి శాసన సభ్యుడు డాక్టర్ రాజయ్య ఇప్పుడు ప్రస్తుత బిజెపి అభ్యర్థి గుండె విజయరామారావు కూడా నీ పైన విమర్శలు చేశారు కదా వారి పైన కేసులు ఎందుకు పెట్టలేదు వారంటే భయమా ఒక ఆడపడుచు మీద ఇలా కేసు పెడతావు కడియం శ్రీహరి అంటూ స్టేషన్ ఘన్పూర్ జడ్పిటిసి మారపాక రవి తీవ్రంగా విమర్శలు చేశారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల అనుభవం కలిగిన రాజకీయ వేత్త ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేశానని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి అనేకమంది దళిత యువకులకు రాజకీయ అనుభవాలు లేకుండా చేశాడని రాజకీయంగా ఎదగనీయకుండా చేశాడని ఈరోజు కొంతమంది అడ్రస్సులు కూడా లేవని వారందరినీ తొక్కి పట్టావంటూ ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలో దళితులందరూ కలిసి నిన్ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని నీవు ఈ నియోజకవర్గము నుండి వెళ్లిపోవాలి మా నియోజకవర్గంలో మేమే పరిపాలన చేసుకుంటాము అంటూ తీవ్రమైన విమర్శలు చేశారు. మా మాదిగల ఓట్ల కోసం నీవు ఎందుకు వస్తున్నావు మా గల్లీలలో ఎందుకు తిరుగుతున్నావు మా ఓట్లు మేము వేసుకుంటుంటే నీకెందుకు అక్కసు నీవు నీ బంధువులు నీ కుటుంబం నీ కులం ఓట్లను అడుక్కోమంటూ మేము చెబుతున్నామని నీ పైన విమర్శలు మేము చెయ్యమని నీ విధేయతకే వదిలివేస్తున్నామంటూ ఆయన అన్నారు. ఎన్నికల నిబంధనలో ఉన్నాయి అందులో నీవు ఆర్డిఓ, ఎన్నికల అధికారి వద్దకు 20 మందిని ఎలా తీసుకువెళ్తావు పోలీస్ స్టేషనుకు ఎలా తీసుకువెళ్తావు అంటే అధికారంతో ఉన్నామనే భావమా అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇందిరకు క్షమాపణ చెప్పాలని ఆమె పైన పెట్టిన కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే నియోజకవర్గంలోని దళిత మహిళలు నిన్ను తరిమి కొడతారంటూ ఆయన అన్నారు ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి చిరంజీవి ఏలియా శ్రీరాములు శ్రీనివాస్ కత్తుల కట్టయ్య శ్రీధర్ ముత్యం రెడ్డి చెవుల యాదగిరి, మారపాక శ్రీనివాస్ మహేందర్, పద్మ పాల్గొన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని మోడల్ కాలనీలో కాంగ్రెస్ కార్యకర్తలు బొజ్జ రాజు ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

## గెలిపించండి అసెంబ్లీలో పోరాటం చేస్తా

**-కారం పుల్లయ్య**

**-త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్**




**వాజేడు, నవంబర్ 26, మనం న్యూస్ :** సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి మీ సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని సిపిఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. కారం పుల్లయ్య గెలుపును కాంక్షిస్తూ భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండలంలో జగన్నాథపురం గ్రామంలో శనివారం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు తమ ప్రియతమ నాయకుడు భద్రాచలం నియోజకవర్గం సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను జగన్నాథపురం వై జంక్షన్ వద్ద నుండి డప్పు వైద్యులతో తమ ప్రియతమ నాయకుని ఎదుర్కొని పూలమాలతో ఆవిష్కరించి, భారీ జన సమూహంతో ర్యాలీగా వచ్చి సభా ప్రాంగణమునకు చేరుకొని ఆశీనులైనారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి త్రిపుర మాజీ సీఎం సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ తో సభను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య మాట్లాడుతూ తన వయసు 18 సంవత్సరాల నుంచి పార్టీలో పని చేస్తూ అనేక ఉద్యమాలు చేశానని ఇదే నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్, అభ్యర్థులు ఏమి చేశారు చెప్పాలని ఎద్దేవ చేశారు. 2011లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చేయాలని సైకిల్ యాత్ర లో వాజేడు మండలం పేరూరు గ్రామం నుంచి పాల్గొన్నాని అన్నారు. అదేవిధంగా 2003లో తమ్మినేని వీరభద్రంతో మహా పాదయాత్రలో పాల్గొని కొండల్లో గుట్టల్లో నివసిస్తున్నటువంటి గిరిజనుల, గిరిజనేతరుల అవసరాలను ఆనాడే తెలుసుకున్నానని అన్నారు. 2007లో భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న ముంపు ప్రాంత ప్రజలను ఆనాటి దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీ చేయాలని ప్రజలను ఒత్తిడి చేస్తే వారి కొరకై పోరాటం చేసి పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వందలాది మందితో కలెక్టరేట్ ను ముట్టడి చేసి సాధించిన విషయాలను గుర్తు చేశారు. 2007 సంవత్సరంలో ఆనాటి ఎంపీ మీడియం బాబురావు ఆధ్వర్యంలో పోలవరం డ్యామ్ ఎత్తును తగ్గించాలని రాస్తారోకోలు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే లాఠీచార్జ్ చేసి తూటాలతో కాల్చి చంపి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు జైలు శిక్ష అనుభవించిన అనంతరం 2008 నుండి తన స్వగ్రామమైన దుమ్ముగూడెం మండలం మారేడుబాక గ్రామమునకు వెళ్లకుండా పార్టీకి అంకితమై ప్రజా పోరాటాల ధ్యేయంగా పనిచేస్తున్నానని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై అవసరమైతే వాజేడు మండలం నుంచి హైదరాబాదు వరకు పాదయాత్ర చేసి ఈ భద్రాచల ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల స్థితిగతులు మార్చడానికి కృషి చేస్తానని అన్నారు. ఈనాటి కాంగ్రెస్ ప్రస్తుత ఎమ్మెల్యే పోదెం వీరయ్య అభివృద్ధి చేయకపోగా ప్రజలను మోసం చేసి ఈసారి వచ్చేది మన ప్రభుత్వమేనని గెలిపిస్తే చేస్తానని ప్రగల్బాలు పలుకుతున్నారని దుయ్యబట్టారు. తనను గెలిపించినట్లయితే ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు, గిరిజనేతరులైన ఎస్సీ బీసీలకు పోడు భూములు పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.అనంతరం త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ మాట్లాడుతూ భారత దేశంలో సిపిఎం పార్టీ ప్రస్తుతం బలహీనంగా ఉన్నా... రాబోయే కాలంలో భారతదేశం ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేస్తూ ఎస్సీ, ఎస్టీ ఓ బి సి వర్గాలకు విద్యా, వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించేది మేమేనని బిజెపి ,కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలు అన్ని ఒకటేనని వీళ్ళ జెండాలు వేరైనా ఎజెండా ఒకటేనని పునరుద్ఘాటించారు. ఈ పార్టీలన్నిటికీ ప్రత్యామ్నాయం సిపిఐ (ఎం) పార్టీ ఒకటేనని తెలిపారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయి నిరుపేద వర్గాలకు సరైన పోషకాహారం అందక రక్తహీనతతో మహిళలు చిన్నపిల్లలు చనిపోవడం అత్యంత బాధాకరమని వీటన్నిటి కారణం పాలించే ప్రభుత్వాలేనని, ఈ ప్రభుత్వాలను ఓటుతో బహిష్కరించాలని, ప్రజలకు పిలుపునిచ్చారు, 2005 సంవత్సరంలో అటవీ హక్కుల చట్టం కై పోరాడి వాటినములు చేసిన ఏకైక ప్రభుత్వం మాదేనని గుర్తు చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో ఎక్కువ మంది ప్రజలు తునికాకు పై ఆధారపడి బ్రతుకుతుండగా ఈ ప్రభుత్వాలు వాటిని ప్రైవేట్ కాంటాక్ట్ కాంట్రాక్టర్లకు అప్పజెప్పి ప్రజల శ్రమను దోచుకొనగా తునికాకు బోనస్ ఇవ్వడంలో కూడా జాప్యం వహిస్తున్నారని అన్నారు. సిపిఐ(ఎం) పార్టీ భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి అయిన కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం వేసుకోవాలని ప్రజలను కోరుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, మచ్చ వెంకటేశ్వర్లు, తుమ్మల వెంకట్ రెడ్డి, జజ్జరి దామోదర్ దగ్గర నాయకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిఎస్పి పార్టీ



**నల్లబెల్లి, నవంబర్ 25, మనం న్యూస్ :** నల్లబెల్లి మండలంలోని ముచింపుల తండాలో నర్సంపేట బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ సతీమణి గుండాల రజిత ప్రచారానికి కోలాటాలతో మహిళలు, యువకులు, తండా నాయకులు బ్రహ్మరథం పట్టినారు. ఈ ప్రచారంలో భాగంగా నల్లబెల్లి మండల ఎన్నికల కన్వీనర్ గుండాల శ్రీశైలం, గుండాల కుమారస్వామి ఆధ్వర్యంలో ముచింపుల తండా బిఎస్పి అధ్యక్షుడు ఆంగోతు శ్రీనివాస్ నాయక్ సమక్షంలో కోలాటాలతో గడపగడపకు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్ కుమార్ ని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచింపుల తండా బీఎస్పీ ఉపాధ్యక్షులు అంగోతు సుధాకర్, నాయకులు గణేష్, విగ్నేష్, నల్లబెల్లి మండల మహిళా నాయకురాలు పండుగ కళావతి, తదితర మహిళలు, మండల యువ నాయకులు గుండాల సుమన్, విజయ్, సిద్ధు, రామ్ చరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాల చేతి గుర్తుకు ఓటెయ్యండి



**బచ్చన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** ఆరు గ్యారంటీ అభివృద్ధి పథకాల చేతి గుర్తుకు ఓటేసి కొమ్మూరిని గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు. శనివారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈవిఎంలోని మూడో నెంబర్ లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిద్దారెడ్డి, మహాత్మ చారి, మోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాగీరు సత్తయ్య, నీల మల్లేశం, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటి పథకాల చేతి గుర్తుకు ఓటయ్యండి



**బచ్చన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** ఆరు గ్యారంటీ అభివృద్ధి పథకాల చేతి గుర్తుకు ఓటేసి కొమ్మూరిని గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు. శనివారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈవిఎంలోని మూడో నెంబర్ లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిద్దారెడ్డి, మహాత్మ చారి, మోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాగీరు సత్తయ్య, నీల మల్లేశం, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరం

### -సీనియర్ అడ్వకేట్ గంద్ర నరేష్ రెడ్డి




**పరకాల, నవంబర్ 25, మనం న్యూస్ :** మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని గంద్ర నరేష్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ పరకాల అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజే షన్ ఆధ్వర్యంలో అనిశెట్టి రజిత రచయిత్రి, సామాజికవేత్త అధ్యక్షత న పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ లో "మహిళ లపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే" సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ కుటుంబం నుండి ఆడ, మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళ లపై, ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు, అత్యాచారాలు ప్రధాన సమస్య లని, మహిళ ల భద్రత మన అందరి భాద్యత అని అన్నారు. లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో, పనిచేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని, ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు. వారిని ప్రోత్సహించడం, సహాయ, సహకారాలు అందించడం మన అందరి భాద్యత అని అన్నారు.అనిశెట్టి రజిత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తం గా మహిళలో స్ఫూర్తి ని ఇచ్చే విధంగా, వారి హక్కులను కాపాడేందుకు, హింస ను నిర్మూలించే విధంగా నవంబర్ 25 ను జరుపుకుంటున్నమని అన్నారు. 1960 లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు. 1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగింది అని అన్నారు. మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమం అని, మౌనన్ని వీడి గళం ఎత్తి, ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు 16 రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, సర్వోదయ ప్రత్యేకంగా మహిళ కోసం పనిచేస్తు వాటిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది అని అన్నారు. జెండర్ ఎక్స్పర్ట్ ఇందిర మహిళా హక్కులు కాపాడతామని, వారిపై హింస ని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. రెహన కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాన హక్కులు, భాగస్వామ్యం తో స్త్రీ, పురుష సమానత్వం వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వేణు, సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, అక్తర్, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండలంలో ఇంటింటికి బిఆర్ఎస్ నమూనా బ్యాలెట్ ప్రచారం



**చిల్పూర్, నవంబర్ 25, మనం న్యూస్:** చిల్పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి నమూనా బ్యాలెట్ ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. మండలంలోని మల్కాపూర్, వెంకటాద్రి పేట, శ్రీపతి పెల్లి, రాజవరం, చిన్న పెండ్యాల గ్రామాలలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు నమూనా బ్యాలెట్ తో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చిన్న పెండ్యాల గ్రామంలో మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నమూనా బ్యాలెట్ ప్రచారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బూత్ కమిటీ ఇంచార్జ్ తాళ్లపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన బ్యాలెట్ నమూనా ప్రచార కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో ప్రజలను కోరినట్లు ఆయన చెప్పారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడిగినట్లు ఆయన చెప్పారు. ప్రజల స్పందన చూస్తుంటే కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, తాళ్లపల్లి క్రాంతి కుమార్, ఉప సర్పంచ్ ఈర్ల రూపేష్, కొత్తపెల్లి యాకరాజు, తాళ్లపల్లి స్వామి, తాళ్లపల్లి గంగరాజు, వేమునూరు శ్రీనివాస్, రామడుగు సమ్మయ్య, తాళ్లపల్లి సారా రామ్ నారాయణ, గంటి మల్లయ్య, నోముల ప్రసాద్ రెడ్డి, శాఖ వెంకటేశ్వర్లు, పుప్పాల రవికుమార్, తాళ్లపల్లి రాజు, మాచర్ల రాకేష్, తాళ్లపల్లి బాలమల్లు మొగిలి, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభం



**కాజీపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** కాజీపేట హరిహరపుత్ర శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో శనివారం మహానిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం నుండి డిసెంబర్ 28 వరకు నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపారు. ఉదయం గణపతి హోమం అయ్యప్ప స్వామికి అభిషేకం, రమాసత్యనారాయణ స్వామి వ్రతం, అయ్యప్ప స్వామికి అన్నాభిషేకం, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ చేసి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 500 మంది అయ్యప్పలు అన్న ప్రసాదం ను స్వీకరించారు. సాయంకాలం గణపతి హోమం, నిత్య పూజా కార్యక్రమాలు, ద్వాదశ హారతులు, ప్రసాద వితరణ, పవళింపు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 8 నుండి 9 వరకు అయ్యప్ప స్వాములకు టోకెన్లు ఇవ్వబడునని తెలియజేశారు. గత 11 సంవత్సరాలుగా నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదము స్వీకరించి, సేవచేయు భక్తులకు అయ్యప్పలకు సహకరించాలని, దాతలు తమవంతు సహాయం అందించాలని కోరారు. అన్ని దానముల కన్నా అన్నదానము గొప్పదని దాతలు ఎవరైనా ఉంటే దేవాలయంలో సంప్రదించి 1516 రూపాయలు చెల్లించి తమకు నచ్చిన రోజు అన్నదానం జరపవచ్చని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర జనార్ధన్ గౌడ్, ఒర్సు యాకయ్య, పిల్లల కుమారస్వామి, ఆవాల పురుషోత్తం రెడ్డి, అరూరి సాంబయ్య, నటరాజ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కొండ రాజేందర్, శ్రీనివాస్, భద్రారెడ్డి, నలినీకాంత్, కోటగిరి సంపత్, పూజారి శ్రీనివాస్ శర్మ, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్‌లో "ఎమ్‌పవరింగ్ అకడమిక్ ఎక్సలెంట్"

**-ఇంటిగ్రేటింగ్ రీసెర్చ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ గ్రాంట్ రైటింగ్ ఫర్ స్టూడెంట్ సక్సెస్"పై ఎఫ్‌డీపీ ఘనంగా నిర్వహణ**







**హసన్‌పర్తి, నవంబర్ 25, మనం న్యూస్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఏఓటి) పై నైపుణ్యం సాధించడానికి అధ్యాపకులు తప్పనిసరిగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ముఖ్య అతిథి, హిమశ్రీ దేశాయ్ వ్యవస్థాపకులు, కిటోలైట్ ప్రైయివేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు తెలిపారు. కిట్స్ వరంగల్ క్యాంపస్ లో "ఎమ్ పవరింగ్ అకడమిక్ ఎక్సలెంట్"పై సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆర్‌ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అనే ఈవెంట్‌ను సివిల్ సెమినార్ హాల్ లో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు.కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యూ) సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్‌ఈ) విభాగం వారు ఎమ్‌పవర్రింగ్ అకడమిక్ ఎక్సలెంట్ ఇంటిగ్రేటింగ్ రీసెర్చ్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ గ్రాంట్ రైటింగ్" అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపి)ని నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి సగర్వంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, హైదరాబాద్ లోని కిటోలైట్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు హిమశ్రీ దేశాయ్, గౌరవ అతిథిగా డైరెక్టర్, ఇన్ఫర్మేటికా బిజినెస్ సొల్యూషన్స్-డేటా మేనేజ్‌మెంట్ అండ్ డేటా గవర్నెన్స్, వరుణ్ వేముగంటి జ్యోతి వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఇది హైదరాబాద్ లోని కిటో లైట్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆర్ ఈ కిట్స్ వరంగల్ వారి చే నిర్వహించబడింది. కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీ కాంతరావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ "ఎమ్‌పవరింగ్ అకడమిక్ ఎక్సలెంట్ ఇంటిగ్రేటింగ్ రీసెర్చ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ గ్రాంట్ రైటింగ్ ఫర్ స్టూడెంట్ సక్సెస్" పై ఎఫ్‌డిపి ని విజయవంతంగా నిర్వహించినందుకు హెడ్‌ఐ స్క్వేర్ అర్‌ఈ, డీన్స్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్య అతిథి హిమశ్రీ దేశాయ్ మాట్లాడుతూ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ యొక్క ముఖ్య భాగాలను హైలైట్ చేశారు. నాలుగు క్లబ్ వర్గాలు ఉన్నాయి అవి వరుసగా డిజైన్ (ఫ్యాబ్రికేషన్), ఎలక్ట్రానిక్ పార్ట్ (టంకం వంటివి), కంప్యూటర్ భాషల ద్వారా ప్రోగ్రామింగ్ మార్కెటింగ్ ద్వారా వ్యాపారం, విద్యార్థులు అత్యాధునిక సాంకేతికతలను నేర్చుకోవడం కోసం ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకు బాగా గురవుతారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఎడ్జ్ కటింగ్ టెక్నాలజీలలో నైపుణ్యం సాధించడం ద్వారా సరికొత్త ఆవిష్కరణల ద్వారా ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా మారడానికి విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలి. ఒక సాధారణ ఉత్పత్తి వారిని సృజనాత్మకంగా చేస్తుంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) లో నైపుణ్యం సాధించడానికి అధ్యాపకులు తప్పనిసరిగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ఆమె ముగించారు

ఇన్‌ఫర్మాటికా బిజినెస్ సొల్యూషన్స్-డేటా మేనేజ్‌మెంట్ అండ్ డేటా గవర్నెన్స్‌కి సంబంధించిన అతిథి డైరెక్టర్ వరుణ్ వేముగంటి మాట్లాడుతూ ఫ్యాకల్టీ పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్‌లను తయారు చేయడానికి సహకార పరిశోధన, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత నైపుణ్యాలను కేంద్రీకరించాలి, ఇంటర్ డిసిప్లినరీ విధానం వినూత్న ఉత్పత్తుల తయారీకి దారి తీస్తుంది ప్రస్తుతం మీకు ఎఐ పరిజ్ఞానం లేకపోతే ఇంజనీరింగ్‌ని ఉపయోగించడం లేదు అని అర్థం. పెట్టె వెలుపల ఆలోచించండి. విద్యార్థి తప్పనిసరిగా కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్, కన్సల్టింగ్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు, నాలెడ్జ్ షేరింగ్, సృజనాత్మకతతో కూడిన నైపుణ్యాన్ని కలిగి ఉండాలి, విద్యార్థులు చాలా దూకుడుగా లేదా సబ్ మెర్సివ్ గా (మునిగిపోయేలా) ఉండకూడదని, కానీ దృఢంగా మరియు కార్పొరేట్ సంస్కృతిని ఎక్కువగా ఇష్ట పడేలా కష్ట పడి ముందుకు సాగాలని అతను సగర్వంగా తెలుపుతూ ముగించారు.గౌరవ అతిథి, సహ వ్యవస్థాపకులు, ఫౌండర్స్ ల్యాబ్ హైదరాబాద్, శకుంతల మాట్లాడుతూ అధ్యాపకుల ప్రయోజనం కోసం మంజూరు ప్రతిపాదన రచనను హైలైట్ చేశారు. మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌ను అర్థం చేసుకోవడం వల్ల వ్యాపారవేత్తగా వ్యాపారంలో విజయాన్ని సృష్టిస్తుంది. నిర్ణయం తీసుకోవడం, ముఖ్య లక్షణాలు ప్రయోజనాలు, లీడ్ ఇన్నోవేషన్, స్కేలబిలిటీ, ఫ్లెక్సిబిలిటీ, కెపాసిటీ, క్రియేటివిటీ బిల్డింగ్, సుస్థిరత పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతిష్టాత్మకం అనేది నిధులను పొందడానికి, ప్రమాద కారకాల గురించి మాట్లాడటానికి సానుకూల పదం కాదు. చివరగా, మీరు నిర్దిష్ట, సమయ-ఆధారిత, కొలవదగిన, వాస్తవిక సాధించగల స్మార్ట్ లక్ష్యాన్ని కలిగి ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొ కె అశోక్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమం శిక్షకులకు శిక్షణనిస్తుంది, వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులను రూపొందించడం ద్వారా అధ్యాపకులు తప్పనిసరిగా వినూత్న ఆలోచనలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవాలి, మా ఇన్‌స్టిట్యూట్ లో పరిశోదన, ఆవిష్కరణ, వ్యవస్థాపకత కోసం కేంద్రం ద్వారా మా ఇన్‌స్టిట్యూట్‌లో ఆవిష్కరణలను నిర్వహిస్తున్నప్పటికీ పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్‌లతో పాటు ఆవిష్కరణలు వ్యవస్థాపకత లు జోడించి నాణ్యమైన శిక్షణ అందించాలి, ఇంజినీరింగ్ ఉపాధ్యాయులు మాత్రమే అత్యుత్తమ పారిశ్రామికవేత్త లను తయారు చేస్తారు. స్టూడెంట్ బాడీ సెయిల్ స్టూడెంట్స్ అలయన్స్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ లీడర్‌షిప్ కిట్స్ క్యాంపస్‌లో అత్యాధునిక సాంకేతికతలతో శక్తివంతమైన ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది అని సగర్వంగా తెలుపుతూ ముగించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌ఓడిలు, డీన్‌లు, సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్‌ఈ-హెడ్, ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కె వేణుమాధవ్ (విద్యా వ్యవహారాలు) సిఓఈ, ప్రొఫెసర్ వి రాజగోపాల్, ప్రొఫెసర్ ఎం రఘురాం ప్రొఫెసర్ ఎం రాజు, ప్రొఫెసర్ పి నిరంజన్, ప్రొఫెసర్ ఎం శ్రీకాంత్, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బా, ప్రొ ఎస్ నరసింహా రెడ్డి, డా కె శివ శంకర్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డా డి ప్రభాకరాచారి, 281 మంది అధ్యాపక పార్టిసిప్యాంట్స్ పాల్గొని విజయవంతం చేశారు.

# గౌడ సోదరుల మద్దతు బిఆర్ఎస్ కే

**భీమదేవరపల్లి, నవంబర్ 25, మనం న్యూస్ :** భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గౌడ సోదరుల ఆత్మీయ సమావేశం ముల్కనూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గౌడ సోదరులు మాట్లాడుతూ తాము భారత రాష్ట్ర సమితికి మద్దతు తెలుపుతున్నట్లుగా పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండల జడ్పిటిసి వంగ రవీందర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంపీగా ఉన్నప్పుడు గౌడ సంఘానికి గాని గౌడ కులస్తులకు దేవాలయ నిర్మాణాలకు గాని సంఘ భవనాల నిర్మాణాలకు గాని ఎటువంటి సాయం చేయని వ్యక్తి గౌడ్ అన్నలు అందరూ తనకే ఓటు వేస్తారని అనడం సిగ్గుచేటని గౌడన్న కుటుంబాలు బాధల్లో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఏ ఒక్కసారి కూడా



పరామర్శించని వ్యక్తి ఇప్పుడు గౌడ్ ల ఓట్ల కోసం కులాన్ని అడ్డు పెట్టు కుంటున్నారని సతీష్ కుమార్ గౌడ కోసం అడిగిన వెంటనే కుల సంఘాల భవన నిర్మాణాలకు గాని కుల దైవమైన రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణాలకు అడిగిన వెంటనే లక్షల కొద్ది విరాళాలు ఇచ్చారని ఏ కులస్తులైనా ఏ మతస్తులైనా వారి గుడి నిర్మాణాలకు వారి సంఘ భవనాలకు సాయం చేసిన వ్యక్తి సతీష్ కుమార్ ఉద్యమ సమయంలో కెసిఆర్ తర్వాత ఈ రాష్ట్రంలో చెప్పుకోదగిన కుటుంబం ఏదైనా ఉంది అంటే కెప్టెన్ కుటుంబం మాత్రమేనని పేర్కొన్నారు మా గౌడ కుల సంఘాలన్నీ కూడా సతీష్ కుమార్ భీఆర్ఎస్ కారు గుర్తుకే మద్దతు తెలుపుదామని నిర్ణయించుకున్నట్లు గౌడ సంఘం నాయకులు ఈ సభలో వివరించారు. శ్రీపతి రవీందర్ గౌడ్ కేడీసీసీ డైరెక్టర్ ఎల్కతుర్తి, పూదరి రాజేశ్వరి బీఆర్ఎస్ గౌడ ప్రతినిధుల స్టేట్ మహిళా వింగ్ చైర్మన్, బొమ్మగాని అనురాధ, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కోహెడ పరశు రామ్ గౌడ్, బొమ్మగాని రాజేశం గౌడ్, చెప్పాలా శ్రీనివాస్, కాసగోని జనార్ధన్, వంగ కృష్ణమూర్తి, అనగాని వీరన్న గౌడ్ పాల్గొన్నారు.

# బీసీ కులాలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతున్న ఓటర్లు

**-అత్యధిక మెజార్టీతో గెలుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు**

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్య**



**కాజీపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** బీసీ కులాల జనాభా గణనకు మొగ్గుచూపని బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పుటకు ప్రజలు సిద్ధమైనారని బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, ఆల్ ఇండియా వడ్డెర సంఘం జాతీయ గౌరవాధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్య తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలలో గత 15 రోజుల నుండి ప్రచారం నిర్వహించి శనివారం కాజీపేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పరిపాలన చేస్తున్న రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు బీసీల కులగణన చేయకుండా ఉన్నత కులాల కొమ్ముగాస్తున్నందుకు అసెంబ్లీ ఎన్నికల అవకాశాన్ని బీసీల ఓటర్లు ఉపయోగించుకొని ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పుటకు సిద్ధమయ్యాయని ఆయన తెలిపారు. ఈనెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాలను కూడా కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలుస్తుందని ఆయన తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి నాయిని రాజేందర్ రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో, వరంగల్ తూర్పున కొండ సురేఖ, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమండ్ల యశస్విని రెడ్డి 75 వేల నుండి 80,000 ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నారని ఆయన తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రచారంలో పాల్గొనగా ప్రజల స్పందన ఎంతో బాగా ఉందని, బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న మోసపూరితమైన వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి విఆర్ఎస్ ప్రజలు ఇస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలకు ప్రజల స్పందన బాగా ఉందని ఓటర్లు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. డబ్బుల సంచులతో ఓటర్లను కొనే కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టుతున్నదని దీనిని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు తెలిపి చేతి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కు వినియోగ ఆహ్వాన శుభ పత్రికను అందజేసిన గందే కల్పన నవీన్

**-వినూత్న రీతిలో ఓటు హక్కు వినియోగ ప్రచారం**



**వరంగల్ టౌన్, నవంబర్ 25, మనం న్యూస్ :** వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ తరపున ప్రచారంలో భాగంగా ఓటు హక్కు వినియోగ ఆహ్వాన శుభపత్రికను ప్రచురించి వరంగల్ బట్టల బజార్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి నవంబర్ 30న జరుగు పోలింగ్ లో వరంగల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్ కు ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు వినియోగ ఆహ్వాన పత్రిక లను పంచుతూ ఓటర్లను కోరారు